# మాతెలుగు తల్లికి మల్లెపూదండ

మాతెలుగు తల్లికి మల్లెపూదండ
మాకన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వుతో సిరులు దొరలించు మాతల్లి.

గల గలా గోదారి కదిలిపోతుంటేను
బిర బిరా క్రుష్ణమ్మ పరుగులెడుతుంటెను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలె దొరలుతాయి.



అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నికిలమై నిలచిఉండేదాక.

రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి క్రుష్ణరాయల కీర్తి
మాచెవులు రింగుమని మారుమ్రోగేదాక
నీఆటలే మేము ఆడతాము నీ పాటలే మేము పాడతాము

జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి.